**పని ఉత్పాదకత మరియు కార్యకలాపం యొక్క బలహీనతపై ప్రశ్నావళి:**
**రుమటాయిడ్ కీళ్ళవాతం V2.0 (WPAI:RA)**

దిగువ ప్రశ్నలలో మీ పని సామర్థ్యం మరియు కార్యకలాపాలు కొనసాగించడంలో మీ రుమటాయిడ్ కీళ్ళవాతం (రుమటాయిడ్ ఆర్థరైటిస్) ప్రభావం ఏవిధంగా ఉంటుందో అడగడం జరుగుతుంది. *దయచేసి సూచించిన విధంగా, సరైన ఖాళీలను పూర్తిచేయండి లేదా సరైన నంబర్‌ని వృత్తం చేయండి.*

1. మీరు ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నారా (జీతం కోసం పని చేయడం)? ______ లేదు ______ అవును
   *ఒక వేళ లేదు అయితే, "లేదు" టిక్ చేసి ప్రశ్న 6కి వెళ్ళండి.*

తర్వాతి ప్రశ్నలు **గత ఏడు రోజులకు** వర్తిస్తాయి, నేటి రోజు కాకుండా.

2. గత ఏడు రోజులలో, మీ రుమటాయిడ్ కీళ్ళవాతం సమస్యల మూలంగా మీరు ఎన్ని గంటలు పని తప్పిపోయారు? *మీ రుమటాయిడ్ కీళ్ళవాతం మూలంగా వ్యాధి రోజులలో మీరు తప్పిపోయింది, మీరు ఆలస్యంగా వెళ్ళిన సమయం, ముందుగా వచ్చిన సమయం మొదలగు గంటలు చేర్చండి. మీరు ఈ అధ్యయనంలో పాల్గొనేందుకు తప్పిపోయిన సమయాన్ని చేర్చకండి.*

   ______ గంటలు

3. గత ఏడు రోజులలో, విశ్రాంతి రోజులు, సెలవులు, ఈ అధ్యయనంలో పాల్గొనడంతో వెచ్చించిన సమయంలాంటి ఇతర కారణాల మూలంగా మీరు ఎన్ని గంటలు పని తప్పిపోయారు?

   ______ గంటలు

4. గత ఏడు రోజులలో, మీరు ఎన్ని గంటలు నిజంగా పని చేశారు?

   ______ గంటలు *(ఒక వేళ "0" అయితే, ప్రశ్న 6కు వెళ్ళండి.)*

5. గత ఏడు రోజులలో, <u>మీరు పని చేస్తున్నప్పుడు</u> మీ రుమటాయిడ్ కీళ్ళవాతం ఎంత వరకు మీ సామర్థ్యాన్ని ప్రభావితం చేసింది?

*మీరు చేయగల పని మోతాదులో లేదా రకంలో పరిమితమైన రోజులను, మీరు చెయ్యాలనుకున్న దానికంటే తక్కువ చేసిన రోజులను, లేదా మీరు మామూలుగా ఎంత శ్రద్ధగా చేయగలుగుతారో అంత శ్రద్ధగా పనిచేయని రోజులను గుర్తుంచుకోండి. ఒక వేళ రుమటాయిడ్ కీళ్ళవాతం మీ కార్యకలాపాలని కొద్దిగా మాత్రమే ప్రభావితం చేస్తే, చిన్న నంబర్‌ని ఎంచుకోండి. ఒక వేళ రుమటాయిడ్ కీళ్ళవాతం మీ కార్యకలాపాలను అధిక మొత్తంలో ప్రభావితం చేస్తే, పెద్ద నంబర్‌ని ఎంచుకోండి.*

<u>మీరు పని చేస్తున్నప్పుడు</u> మీ ఉత్పాదకతను ఎంత వరకు <u>రుమటాయిడ్ కీళ్ళవాతం</u> ప్రభావితం చేసిందో దానిని మాత్రమే పరిగణించండి.

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| రుమటాయిడ్ కీళ్ళవాతం మూలంగా, నా పనికి ఎలాంటి ప్రభావం కలగలేదు | 0 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | రుమటాయిడ్ కీళ్ళవాతం, నేను పని చేయడాన్ని పూర్తిగా అవరోధించింది |

నంబర్‌ని వృత్తం చేయండి

6. గత ఏడు రోజులలో, మీ రుమటాయిడ్ కీళ్ళవాతం మీ క్రమబద్ధమైన రోజువారి కార్యకలాపాల సామర్థ్యాన్ని ప్రభావితం చేసింది, ఉద్యోగంలో చేసే పని కాకుండా?

*క్రమబద్ధమైన కార్యకలాపాలు అంటే, ఇంటి చుట్టుముట్టు చేసే పని, షాపింగ్, పిల్లలను చూసుకోవడం, వ్యాయామం, విద్యాభ్యాసంలాంటి మీరు చేసే మొదలగు మామూలు కార్యకలాపాలు. మీరు చేయగల కార్యకలాపాల మోతాదులో లేదా రకంలో పరిమితమైన సమయాలను మరియు మీకు నచ్చే దానికంటే తక్కువ చేసిన సమయాలను గుర్తుంచుకోండి. ఒకవేళ మీ రుమటాయిడ్ కీళ్ళవాతం మీ కార్యకలాపాలను కొద్దిగా మాత్రమే ప్రభావితం చేస్తే, చిన్న నంబర్‌ని ఎంచుకోండి. ఒకవేళ మీ రుమటాయిడ్ కీళ్ళవాతం మీ కార్యకలాపాలను అధిక మొత్తం ప్రభావితం చేస్తే, పెద్ద నంబర్‌ని ఎంచుకోండి.*

ఉద్యోగము వద్ద పని కాకుండా, మీ నియమిత రోజువారీ కార్యకలాపాలను చేసేందుకు మీ సామర్థ్యాన్ని <u>రుమటాయిడ్ కీళ్ళవాతం</u> ఎంత వరకు ప్రభావితం చేసిందో అది మాత్రమే పరిగణించండి.

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| రుమటాయిడ్ కీళ్ళవాతం మూలంగా, నా రోజువారి కార్యకలాపాలకు ఎలాంటి ప్రభావం కలగలేదు | 0 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | రుమటాయిడ్ కీళ్ళవాతం నేను నా రోజువారి కార్యకలాపాలు కొనసాగించడాన్ని పూర్తిగా అవరోధించింది |

నంబర్‌ని వృత్తం చేయండి

WPAI:RA V2.0 (Telugu for India)